సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ శిక్షణ

విశాలాంధ్ర - మోతుగూడెం : మోతుగూడెం పోలీస్ స్టేషన్ నందు సీఆర్పీఎఫ్ ఆలాకంపెనీ కమాండర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం-2025-26కి సంబంధించి ప్రజలకు స్కిల్ డెవలప్మెంట్ కోసం సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో మోతుగూడెం పోలీస్ స్టేషన్ నందు 30 మంది నిరుద్యోగ విద్యార్థులు మరియు ప్రజలకు ఎలక్ట్రీషియన్ కోర్స్ సిఆర్పిఎఫ్ బెటాలియన్ 42 కమాండెంట్ శ్రీ ధర్మ ప్రకాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ విద్యార్థులకు మరియు ప్రజలకు ఇది ఒక చక్కటి అవకాశం అని, 30 మంది పేద, నిరుద్యోగ విద్యార్థులు మరియు ప్రజలకు 25 రోజులు ఎలక్ట్రీషియన్ కోర్స్ ఉచితంగా నేర్పించడం జరుగుతుందని, అలాగే కోర్స్ పూర్తి అయిన అనంతరం ప్రతి ఒక్కరికి ఎలక్ట్రికల్ కిట్ మరియు సంబంధిత సర్టిఫికెట్ ఫ్రీగా ఇవ్వడం జరుగుతుంది అని తెలియచేసారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే కుట్రలను ఖండించండి

సిపిఐ, సిపిఎం నాయకులు రాధ కృష్ణ, పి.అప్పలనరసయ్య

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : వామపక్షాల రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సిపిఐ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాడేరు మండలం పాడేరు ఐటీడీఏ రేకుల కోలనీ గ్రామంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పలనరసయ్య, సిపిఐ పార్టీ జిల్లా సమితి కూడ రాధాకృష? మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరంగా నీరుగార్చే కుట్రలను ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీ ప్రజలు, పేదలకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్రమైన వివరాలతో ఆయన విమర్శించారు. 2005 సంవత్సరం వామపక్ష ఉద్య మాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయత్నాలు చేయడాన్ని వారు ఖండించారు. వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఈ చట్టం అమలు లోపాలను ఎత్తిచూపుతూ అల్లూరి జిల్లాలోని ఆదివాసీలు, పేద వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న అన్యాయాలను వారు వివరిం చారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన పేదలకు చట్టం జీవనాధారమణి, మోదీ ప్రభుత్వం భూస్వాములు,పెత్తం దార్ల ఒత్తిళ్లకు తలొగ్గి ఉపాధి పథకాన్ని దీన్ని నీరుగార్చుతుందనివారు విమర్శించారు. అదేవిధంగా పాడేరు ఐటీడీఏ రేకుల కోలన్ని గ్రామ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరం నుండి ఉపాధి హామీ డబ్బులు పడలేదని, తక్షణమే బకాయి డబ్బులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ సభ్యుడు ఆదాసు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు చంటిబాబు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిన్నారావు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కృష్ణ, ఉపాధి కూలీలు మచ్చమ్మ, దేవి, కాసులమ్మ పాల్గొన్నారు.

రక్షిత త్రాగునీటితోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - చింతపల్లి : రక్షిత త్రాగునీటితోనే సంపూర? ఆరోగ్యం సంప్రాప్తిస్తుందని టిడిపి నాయకుడు, టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయితీలో సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ క్రమంలో బెన్నవరం గ్రామంలో నిర్మించిన 20 వేల లీటర్ల సామర్థ్యం గల త్రాగునీటి ట్యాంకును, అదేవిధంగా బోనకల మామిడి గ్రామంలో 5 వేల లీటర్ల సామర్థ్యం గల మరో త్రాగునీటి ట్యాంకును సర్పంచ్ తో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరాకు ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజలకు దీరెకాల ప్రయోజనం కలిగించేలా ఉంటుందని, అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. సర్పంచ్ సన్యాసమ్మ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సర్పంచులకు నిధులు లేని పరిస్థితి కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగామన్నారు. అలాంటి పరిస్థితులకు తావు ఉండదన్నారు. పంచాయతీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు కొందరు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో అవినీతి రహిత, పారదర్శక పాలన కోసం ప్రజలంతా ఐక్యంగా కలసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పూజారి నారాయణమూర్తి, కూటమి నాయకులు సలభం క్రినాయుడు, కారేగి మత్యరాజు, తామర్ల రమేష్, వంజరి వరాల నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు శోభ శ్రీనివాస్, బూత్ ఇన్చార్జి మరిగేలా చంటిబాబు, బూత్ కన్వీనర్ పూజారి నాగేశ్వరరావు, జనసేన నాయకుడు వంతల రాజబాబు, బీజేపీ నాయకుడు ఉల్లి రమణ, పీసా అధ్యక్షుడు మువ్వల సత్తిబాబు, ధర్మ రాంబాబు, టీడీపీ యూత్ లీడర్ జర్త రాజేంద్ర, సలభం సతీష్, శంకర్, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఎస్ఐ షణ్ముఖరావుకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర - జిమాడుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల పోలీస్ పోలీస్ శాఖ అధికారి ఎస్సై షణ్ముఖరావు బదిలీ మీద వెళుతున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయన మండలంలో చేసినటువంటి కార్యక్రమాలు గురించి నాయకులు, ప్రజలు అభినందించారు. ప్రత్యేక దృష్టి సారించి మండలంలో మార్పు తీసుకొచ్చారని, అలాగే యువతకు ఆదర్శంగా నిలిచారని ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా కృషి చేశారని తెలిపారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై బోనంగి సాయివడాల్కి మండలంలో నాయకులు ,ప్రజలు సహకరించాలని, ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు. టిడిపి శ్రేణులు ఇరువురు ఎస్సై గారికి దుస్సాలు వాళ్లకు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏఎస్సి డైరెక్టర్ కిముడు కళ్యాణం, టిడిపి మండల ఉపాధ్యక్షులు మత్స్యరాస నారాయణరాజు, పంచాయితీ అధ్యక్షులు, కే.వి. ప్రసాద్. టిడిపి నాయకులు రీమిలి కొండబాబు పాల్గొన్నారు

పంచాయతీ విభజన వద్దు

విశాలాంధ్ర - చింతపల్లి : పంచాయతీ విభజన ను తామంతా వ్యతిరేకిస్తున్నామని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత, ఆ పంచాయతీ వార్డు సభ్యులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ముక్త కంఠంతో అన్నారు. ఆ పంచాయతీ కార్యదర్శి ఆర్ విజయశాంతి సమక్షంలో ఆదివారం సమావేశమైన పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పంచాయతీ విభజన ను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసుకున్నట్లు సర్పంచ్ లలిత సోమవారం వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ విభజన వలన అనేక సమస్యలు ఉత్పన్నం అవుతుండడం వలన విభజన నిర్ణయాన్ని పంచాయతీ పాలక వర్గంతో పాటు పలు గ్రామాలకు చెందిన ప్రజలు అభిప్రాయం మేరకు విభజన నిర్ణయాన్ని తామంతా వ్యతిరేకిస్తూ నిర్ణయాన్ని తీసుకున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, పీసా కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర - కొయ్యూరు : మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించి గాంధీ పేరుతోనే ఆ పథకాన్ని కొనసాగించాలని అల్లూరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండ లంలో అంతాడ పంచాయతీ మునసలి గ్రామంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన చేపట్టారు ఈ సందర్భంగా వియ్యపు నానాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి ఉపాధి హామీ పథకం జీవనాధారం అని అలాంటిది దానిని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు. వామ పక్షాలు బిల్లును వ్యతిరేకించిన బలవంతముగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం ముద్ర వేశారని ఆరోపించారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడంతో పాటు ఉపాధి హామీ హక్కును దెబ్బ తీసే కొత్తచట్టం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఉల్లి సూరిబాబు మాట్లాడుతూ వామపక్షాలు వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఉపాధి హామీ పథకం బిల్లుపై చీమకుట్టినట్లయినా లేదని అన్నారు. ఈ సంఘటనపై టిడిపి జనసేన పార్టీలు కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన బివిజి రాంజీ బిల్లు 2025 చట్టాన్ని తొలగించి గాంధీ పేరును యధావిధిగా కొనసాగే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఉల్లి సత్యనారాయణ, ఇరవాడ దేముడు మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి త్రాగునీటికి కాలనీ వాసులు దూరం

విశాలాంధ్ర - దేవీపట్నం : మూడు జిల్లాలో పురుషోత్తపట్నం కేంద్రంగా విస్తరించి ఉండే సత్యసాయి త్రాగునీటి కి ప్రజలు దూరమైయారు. పాత దేవీపట్నం నుంచి పునరావాసానికి ప్రజలు వచ్చిన తర్వాత స్వచమైన త్రాగునీటికి ప్రజలు దూరమైయారు. పక్కనే గోదావరి ఉండీ స్వఛమైన నీటితో పాటు స్వఛమైన గాలిని వీల్చుకున్న ప్రజానీకం పునరావాసం పేరుతో వేరే ప్రాంతానికి వచ్చి కనీసం త్రాగే నీరును సైతం కొనుక్కొనే పరిస్థితి రావడం ఇక్కడ 19గ్రామాల ప్రజలు లబో దిబో మంటున్నారు. ఎంపీ వంగా గీత పుణ్యమా అంటూ రక్షిత మంచినీటి పథకంలో ట్యాంక్ నిర్మించినా ఎప్పుడు వస్తాయో ఎప్పుడు రావో తెలియని పరిస్థితి. పునరావాసానికి వచ్చి త్రాగునీరుకు దూరమైనా బాధ ప్రజల్లో ఉంది. మొన్నటి వరకు సత్యసాయి సిబ్బంది జీతాలు ఇవ్వక సమ్మె చేయటం తో స్వఛ్ మైన నీటికి దూరం అయ్యారు. జీతాలు ఇచ్చి సమ్మె విరమిచ్చినా త్రాగునీరు అందని పరిస్థితి ఏర్పడింది. ఆర్వో ప్లాంట్ నీరు మీద ఆధార పడ్డ ప్రజలకు రోజుకు రూ. 20చెల్లించు కోవాలి. అలాగ 1400కుటుంబాలు నివసిస్తున్న కాలనీ లో ఎంత వెచ్చించాలో చూడండి అన్ని ఖర్చులు పెరిగి పునరావాసానికి వచ్చి పనులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అటు పంచాయతీ వాళ్లు పట్టించు కోక నాయకులు పట్టించుకోక ప్రజలు అల్లాడుతున్నారు. జీతాలు ఇవ్వక వెతలు పడ్డ సత్యసాయి సిబ్బంది సైతం ప్రజలు మొర విన్పించుకోక పోవడంతో ఆ నీటిపై ఆధార పడ్డ ప్రజలు లబోదిబో మంటున్నారు. రోడ్డు పై ప్రధాన కూడలి లో జెండా కర్ర పోల్ కు రాజకీయాలు చేసే పెద్దలకు ప్రజల వెతలు కన్పించక పోవటం కడు శోచనీయం. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏ మహానుభావుడైన పట్టించుకోక పోతాడా అని కళ్ళు కాయాలు కాసేట్టు ప్రజలు ఎదురు చూస్తున్నారు

బోగస్ కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేయించాం

విశాలాంధ్ర - చింతపల్లి : అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సహకారంతో బోగస్ కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేయించగలిగామని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తెలిపారు. చింతపల్లి మండలం గొందిపాకల పంచాయతీ పరిధిలోని గొందిపాకలు, సమగిరి గ్రామాలకు చెందిన చింతపల్లి జ్యోత్స్న, చింతపల్లి రాంబాబు, దుమ్ముల అనితా కుమారి, దుమ్ముల మధుబాబు అనే వ్యక్తులు గిరిజన వాల్మీకి ఉపజాతి పేరుతో 2025 మే 25న కుల ధృవీకరణ పత్రాలు పొందారని ఆయన పేర్కొన్నారు.అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం విఎస్డబ్ల్యూ ఆన్లైన్ ద్వారా పరిశీలించగా, చింతపల్లి, దుమ్ముల ఇంటిపేర్లు వాల్మీకి ఉపజాతిలో లేవని, అలాగే గొందిపాకలు, సమగిరి గ్రామాల్లో వాల్మీకి ఉపజాతి కుటుంబాలే లేవని తేలిందన్నారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ, భారత్ ఆదివాసీ పార్టీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీనిపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్కు పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయగా, చింతపల్లి తహశీల్దార్ కె. శంకర్రావు విచారణ చేపట్టారని తెలిపారు. విచారణలో సంబంధిత కుల ధృవీకరణ పత్రాల దరఖాస్తులు గొందిపాకలు సచివాలయం ద్వారా జరగలేదని, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వెల్లడించినట్లు చెప్పారు.అలాగే, దర్యాప్తు మరియు ఆమోద ప్రక్రియలో విఆర్వో లేదా ఆర్ఐలను సంప్రదించలేదని, అప్పటి తహశీల్దార్ టి.రామకృష్ణ ఆ ధృవీకరణ పత్రాలను ఆమోదించలేదని విఎస్డబ్ల్యూ ఆన్లైన్ రికార్డుల ద్వారా స్పష్టమైందన్నారు. ఈ నేపథ్యంలో జిఎస్డబ్ల్యూ పోర్టల్లో సంబంధిత కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేసినట్లు తహశీల్దార్ కె. శంకర్రావు ఎండార్స్మెంట్ ద్వారా తెలియజేశారని చెప్పారు. ఇలాంటి బోగస్ కుల ధృవీకరణ పత్రాలు తిరిగి జరగకుండా అంగన్వాడీ టీచర్లు, విఆర్వోలు, ఉపాధ్యాయులు నిశితంగా పరిశీలించాలని ఆయన కోరారు.ఏ ఉపజాతికి ఆ ఉపజాతే, ఏ గ్రామానికి ఆ గ్రామమే" అనే విధంగా కుల ధృవీకరణ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని మొట్టడం రాజబాబు పిలుపునిచ్చారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండలం సోలభం పంచాయతీ పరిధిలోని మధురుమామిడిలో ఉన్న ఎస్.టి. థామస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ స్టీపెన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతి థులుగా సోలభం సర్పంచ్ హనుమంతరావు, మాజీ ఎంపీపీ ఎం.వెంకట గంగరాజు హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ సందేశాన్ని పంచుకున్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ ప్రత్యేక నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, సేవ భావనకు ప్రతీక అని, యేసుక్రీస్తు బోధించిన శాంతి, సోదరభావం ప్రతి ఒక్కరూ ఆచరించాలని అతిథులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేయడం, అలాగే పేద విద్యార్థులకు దుస్తులను స్థానిక విలేకరులు అందజేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మానవత్వం, సహానుభూతి, సమాజ సేవ పట్ల ఆసక్తిని పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో తెదేపా నాయకులు కె.కళ్యాణం, ఆర్.కొండబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

పీసా చట్టంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పీసా హక్కులు చట్టాలపై అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఎంపీపీ సార్ల లలిత కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతో మారేడుమిల్లి మండల వివిధ పంచాయతీల ప్రజాప్రతినిధులు పీసా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సర్పంచులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానంగా పీసా చట్టం ద్వారా పంచాయతీ సంబంధిత ప్రతి కార్యక్రమాలు పిసా అధ్యక్షులు ద్వారా నిర్వహించబడతాయని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసా అధ్యక్షులు వారి యొక్క పంచాయతీలలో అభివృద్ధి లోపించిన పలు విధాల సమస్యలను మండల అభివృద్ధి అధికారి వారికి వివరించటం జరిగింది. ఇదివరకు చాలా అభివృద్ధి సమస్యలను నీరు గార్చిన పరిస్థితులు లేకపోలేదని అంగన్వాడి భవనాల శిథిలావ్యస్థలో ఉన్నాయని, రోడ్డు సమస్యలు ఇంకా అలాగే ఉన్నాయని సమస్యలను పరిశీలించడానికి మాత్రమే పరిమితం అవుతున్నాయని ఉన్నత అధికారులు పరిశీలించిన కూడా అభివృద్ధి జరగటం లేదని పలు సమస్యలను వెల్లడించారు.మండల అభివృద్ధి అధికారి సమస్యలను పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పీసా శిక్షణ కార్యక్రమంలో ఈ సందర్భంగా పీస చట్టాల ప్రాధాన్యత, గ్రామ సభలకు ఉన్న అధికారాలు, సహజ వనరులపై గ్రామాల హక్కులు, అభివృద్ధి పనుల ఆమోదంలో గ్రామ సభ పాత్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై పాల్గొన్నవారికి విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో తీసుకునే నిర?యాలు చట్టబద్ధంగా ఉండేలా చూడాలని, పెస నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి జడ్పిటిసి బాలాజీ బాబు ఎంపిటిసి లక్కొండ రవికుమార్ మండల అభివృద్ధి అధికారి పి.రవి కిషోర్, ఆయా పంచాయతీల సెక్రటరీలు పాల్గొనడం జరిగింది.

పేదవలస ఆస్పత్రికి ఏట్టికేలకు కొత్త అంబులెన్స్ రాక

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోని పెదవలస ఆసుపత్రికి అరుకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజారాణి తన ఎంపీ నిధులతో 14 లక్షల వ్యయంతో కొత్త అంబులెన్స్ వాహనం మంజూరు చేసి పెదవలస ఆసుపత్రికి ఏర్పాటు చేశారు. దీంతో సోమవారం స్థానిక కూటమి నాయకులు, వైసిపి నాయకులు, పేదవలస డాక్టర్ పృథ్విష ఆధ్వర్యంలో కొత్త అంబులెన్స్ ను కొబ్బరికాయ కొట్టి వాహనం ప్రారంభించారు. పలువురు మాట్లాడుతూ అంబులెన్స్ లేక రోగులు రాలేక చాలా అవస్థలు పడ్డారని అంబులెన్స్ రాకతో కష్టాలు తీరాయని వారన్నారు. ఎంతోమంది ప్రజా ప్రతినిధులను అధికారులు వినతులు ఇవ్వడం జరిగిందని ఎట్టికెలకు ఎంపీ తనుజారాణి చొరవతో తన ఎంపీ నిధులతో పేదవలస ఆసుపత్రికి కొత్త అంబులెన్స్ మంజూరు ఏర్పాటు చేసినందుకు స్థానిక నాయకులు, ప్రజానీకం ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పంద్ర నూకరాజు, వైసిపి పంచాయతీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు, వైసీపీ మండల కార్యదర్శి సిరిబల రామారావు, లంబసింగి రమేష్, కంకిపాటి రామారావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె మహమ్మద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్సీఎస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మారేడుమిల్లి - విశాలాంధ్ర : మారేడుమిల్లి మండలం కొండవాడ మారుమూల గ్రామంలో క్రిస్మస్ పండుగను ఎఫ్సీఎస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్సీఎస్ మినిస్ట్రీస్ చైర్మన్ బిషప్ గొర్లె శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిషప్ గొర్లె శ్రీకాంత్ మాట్లాడుతూ, "నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించవలెను" అనే యేసుక్రీస్తు సందేశాన్ని గుర్తుచేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ప్రేమ, సేవ, త్యాగమే క్రిస్మస్ పండుగ యొక్క అసలైన భావనని ఆయన పేర్కొన్నారు. వేడుకలలో భాగంగా కొండవాడ గ్రామానికి చెందిన గిరిజనులకు రగ్గులు, దుప్పట్లు, నూతన వస్త్రాలు, తినుబండారాలను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాలు గ్రామస్తుల మనసులను హత్తుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్లు నక్క ప్రవీణ్, కోరా లీలాకుమార్తో పాటు కమిటీ సభ్యులు గొర్లె అఖిమ్, సరోజినీ, శారదా, యువజన విభాగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు.

100 కుటుంబాలకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర - అనంతగిరి : అల్లూరి వాకర్స్ సహకారంతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు రగ్గులు పంపిణీ టోకూరు పంచాయతీ దొరగుడ కొత్తవలస బలియగుడ బిర్జి కంబవలస గ్రామలకు అల్లూరి వాకర్స్ సభ్యులు పి.ప్రభాకరరావు జి కాంతారావు సహకారంతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కిల్లో మోస్య గిరిజన సంఘం నాయకులు గెమ్మెల దేవన్న మాజీ సర్పంచ్ సారా దొన్ను మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో చలి ఎక్కువగా ఉండడం వల్ల అల్లూరి వాకర్స్ సభ్యులు పి.ప్రభాకరరావు జి.కాంతారావు సహకారం 100 కుటుంబాలకు రగ్గులు పంపిణీ చెయ్యడం జరుగుతోందని తెలిపారు గిరిజన ప్రజల దరువున్న సహాయం చేసిన అల్లూరి వాకర్స్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెషా ఉపాధ్యక్షులు గెమ్మెల భీమరాజు పెషా కార్యదర్శి తామల సోమేష్ వార్డు మెంబర్లు పూజారి లక్ష్మణ్ సమర్ది ప్రసాద్ గ్రామ పెద్దలు తామల చిన్నరావు గెమ్మెల మల్లన్న గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారూ మా గంగవరం గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయండి మహాప్రభో!

గంగవరం గిరిజనులు ఆందోళన

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలం కొమ్మిక పంచాయతీలో గల మారుమూల గంగవరం గ్రామానికి తారు రోడ్డు లేక నానా అవస్థలు పడుతున్నామని ఆదివాసి గిరిజనలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్న మా గిరిజన బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉందన్నారు, అనేక ప్రభుత్వాలు వస్తున్నాయి. ఎంతో మంది ప్రజాప్రతినిదిలు వస్తున్నారు, కానీ మా గ్రామానికి తారు రోడ్డు వెయ్యలేకపోతున్నారని, రహదారి సౌకర్యం లేక గర్భిణీలు బాలింతలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు డోలు మోతలతో మూసుకొని వెళ్లవలసి వస్తుందన్నారు, కొన్నిసార్లు అడవి మధ్యలో గర్భిణీలు ప్రసవ వేదనతో ప్రశవించడం జరుగుతుందని అలాంటి సమయాల్లో తల్లి బిడ్డలు ప్రాణాలు పోయే ప్రమాదంలో పడుతున్నారన్నారు ,దీంతో గ్రామస్తులు అంత ఏకమై ఒక్కొక్క ఇంటికి 30 వేల రూపాయలు చొప్పున సమకూర్చుకొని సుమారు 8 లక్షల రూపాయలతో సొంత నిధులతో శ్రమదానముతో మట్టిరోడ్డు వేసుకోవడం జరిగిందని అన్నారు, ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ,మా గ్రామం వైపు కన్ను ఎత్తి చూడటం లేదని, ఎలక్షన్ లో ఓట్లు కోసం మీ గ్రామానికి రోడ్లు వేస్తాం అభివృద్ధి చేస్తాం అని చెప్పి, గ్రామస్తులు తీసుకుని వెళ్లి ఓట్లు వేయించుకుంటున్నారు , గెలిచిన తర్వాత ఆ ప్రజాప్రతినిధులు మా గ్రామాన్ని మర్చిపోతున్నారు , గిరిజనులు తలరాతల మార్చే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలుచేస్తున్న అటవీ బాట కార్యక్రమంలో ఇప్పుడైనా మా గంగవరం గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయగలరని కోరుచున్నాము అని గంగవరం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలోనైనా సమస్య పరిష్కారం అవుతుందో లేదో వేచి చూడాల్సిందే.

ఘనంగా యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు

విశాలాంధ్ర - మారేడుమిల్లి : అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి వనవిహారి ప్రాంగణంలో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) నూతన జిల్లా కౌన్సిల్ సమావేశాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలకు పాడేరు, చింతూరు, రంపచోడవరం డివిజన్లకు చెందిన మొత్తం 22 మండలాల యుటిఎఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకం, ఎస్టిఎఫ్ఐ పతాకం, యుటిఎఫ్ పతాకాలను సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో మారేడుమిల్లి గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం సభావేదిక వద్ద ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నూపాటి లక్ష్మయ్య, యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి, వత్సవాయి సూర్యనారాయణ రాజు, నాగటి నారాయణ, కచ్చా జార్జి విక్టర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. యుటిఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశాలకు జిల్లా శాఖతో పాటు మారేడుమిల్లి మండల శాఖ సమగ్ర ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

హాజరైన ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి. గోపీమూర్తి గారు మాట్లాడుతూ, ప్రస్తుత విద్యాశాఖ నిర?యాలు ప్రభుత్వ విద్యారంగాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులు అధికమవడంతో ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో అనేకసార్లు ప్రాతినిధ్యం వహించి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల లాంగ్వేజ్ పండిట్లు, పీఈటీల అప్గ్రేడేషన్ ఫైళ్లకు ఆమోదం పొందేందుకు కృషి చేసినట్లు తెలిపారు. మరో వక్త, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర్ వర్మ గారు మాట్లాడుతూ, యుటిఎఫ్ ఏర్పడిన నాటి నుంచి గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల హక్కులు, రాయితీలు, సౌకర్యాల సాధనలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పోలవరం జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులుగా జి. విశ్వరాజ్, గౌరవ అధ్యక్షులుగా పి. కృష?య్య, సహాధ్యక్షులుగా ఎస్. నాగేశ్వరరావు, సహాధ్యక్షురాలుగా బి. వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కె. కృష్ణ, కోశాధికారిగా టీ. బొజ్జయ్య ఎన్నికయ్యారు. అలాగే ఆరుగురు కార్యదర్శులను కూడా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా రాష్ట్ర కార్యదర్శులు టి.వి.జి.జి. చక్రవర్తి, ఎస్. కిషోర్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కె.సూరిబాబు, కె.ఆదిరెడ్డి, మారేడుమిల్లి అధ్యక్షులు కె.పండయ్య, ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, పూర్వ అధ్యక్షులు డి. మహేష్, సభ్యులు వి.అబ్బాస్, జి.త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ
బాధితులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : అనారోగ్యానికి గురై ,వైద్య పరంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకి కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. సీఎం సహాయనిది బాధిత కుటుంబాలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. మండలంలోని జమదాల గ్రామానికి చెందిన గొట్టపు విద్యాసాగర్ కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విద్యాసాగర్ కుటుంబానికి రెండు లక్షల 5000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందజేసి ఎమ్మెల్యే ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడుతో పాటు మండల అధ్యక్షులు చంటి తదితరులు ఉన్నారు.

ఉపాధి చట్టం రద్దును విరమించుకోవాలి : వామపక్ష పార్టీలు

విశాలాంధ్ర - బెలగాం : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సూర్తిని రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా పార్వతీపురం స్థానిక జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డికు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్బేగా నాయకులు మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాసి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వలన 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రంతో పాటు భూస్వామ్య వర్గాలతో పోరాడే శక్తి పేదలకు కల్పించిందని, దానివలన లక్షలాది ఎకరాల పేదల భూమీనాభివ ృద్ధి చెందిందని కరోనా సమయంలో దేశమంతా చిన్న భిన్నమైనప్పటికీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాదిమందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందని ఆంధ్రప్రదేశ్‌లో వేలాది మందికి ఉద్యోగవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం వలన కోట్లాదిమంది నిరుపేద కుటుంబీకులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యథా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని అలాగే కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు నిధులు కేటాయించి, బిజెపి ప్రభుత్వం నూతనంగా నిర్ణయించిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామస్వామి, వి. ఇందిరా, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్, రైతు సంఘం నాయకులు ఈవి నాయుడు, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనునాయుడు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రమణి, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు పి. సంగం, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా నాయకులు జీవ, సూరయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భాష, ఎపి రైతు సంఘం నాయకులు బంటు దాసు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి ఈశ్వరరావు, జి. వెంకటరమణ, సిఐటియు జిల్లా నాయకులు గొర్లి వెంకటరమణ, బి. లక్ష్మి, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి. రంజిత్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.దుర్గాప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్.సింహాచలం, సంజీవ్, డివైఎఫ్ఐ నాయకులు వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

వైసీపీలో జవాబుదారీతనం లేదు... పెత్తనం తప్ప...!
ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : వైసీపీ నాయకుల్లో ప్రజల పట్ల, ఓటర్ల పట్ల జవాబుదారీతనం లేదని, కేవలం పెత్తనం, అవినీతి అక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆక్షేపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఎంతో మంది వైసిపి నాయకులు తెలుగుదేశం తీర్థం పుచ్చుకుంటున్నారని తెలిపారు. మండలం డోకిశీల గిరిజన పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. డోకిశీల పంచాయతీ వైసిపి సర్పంచ్ సంపంగి జగదీష్, వార్డ్ నెంబర్లు వీళ్లతో పాటు 100 కుటుంబాలు, నీలాపు చంటి, నీలాపు కొండల రావు, వడ్డీ చంటి, సీదారపు రాజు, వేంపటాపు సంబమూర్తి, బలుసు నాగేశ్వరావు,దుంబరి రవి, బొమ్మి గౌరునాయుడ తదితరులు టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు.ఈ సందర్బేగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఆ దిశగా ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ ఎప్పుడూ గుర్తింపు నిస్తుందని, అందరికీ సముచిత స్థానాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేయడం ఆనందంగా ఉందని, ఇటువంటి అభివ ృద్ధి గతంలో మేము ఎప్పుడు చూడలేదని అన్నారు. నియోజవర్గంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేస్తున్న అభివ ృద్ధి పనులు ఎంతో సంతోషదాయకమని, ఆయన చేస్తున్న అభివ ృద్ధికి ఆకర్షితులై టిడిపిలో మేమంతా చేరామన్నారు. ఆయన బాటలో నడుచుకొని మేమంతా మా గ్రామ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి క ృషి చేస్తామని వారంతా ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.

ఫ్యామిలీ ముస్తాబు ప్రతీ కుటుంబ బాధ్యత
జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టిన "ముస్తాబు" కార్యక్రమం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకర్షితులై రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసారని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. జిల్లాలో చేతులు కడుక్కునే కార్యక్రమం ప్రతీ ఇంటిలో పక్కాగా జరగాలన్నారు. అందుకే కుటుంబమంతా ఆచరించేలా "ఫ్యామిలీ ముస్తాబు" కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. "ఫ్యామిలీ ముస్తాబు" ప్రతీ కుటుంబ బాధ్యతని, పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలన్నారు. స్థానిక లూథరన్ చర్చి పక్కన ఉన్న సమావేశ మందిరంలో "ఫ్యామిలీ ముస్తాబు" శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో విజయవంతంగా నిర్వహించిన 'గ్రామ ముస్తాబు' తరహాలోనే, ఇప్పుడు కుటుంబాల పురోగతి మరియు సాధికారత లక్ష్యంగా దీన్ని చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో ఒక ఆచారంగా ఇది మారినప్పుడే మన పరిసరాలు, ఆరోగ్యం మెరుగుపడుతుందని అభిప్రాయ పడ్డారు. పరిసరాల పరిశుభ్రత, అలంకరణ క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇంట్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ హిత వస్తువులను వాడాలని, గాలిని శుద్ధి చేసే మొక్కలను ఇంట్లో ఉంచుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి వస్తువుకు ఒక నిరీ?త స్థానాన్ని కేటాయించడం వల్ల ఇల్లు ఎప్పుడూ 'ముస్తాబు' చేసినట్లుగా అందంగా ఆహ్లాదకరంగా కనిపిస్తుందన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండే పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నేర్పించాలని, ఇంటి సభ్యులందరూ కలిసి వారంలో ఒక రోజును 'ముస్తాబు దినం' గా ప్రకటించుకుని ఇల్లంతా శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు. "మన ఇల్లు - మన బాధ్యత" అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దీనివల్ల దోమల వ్యాప్తి తగ్గుతుందన్నారు. అలాగే బంతి, చామంతి వంటి పూల మొక్కల పెంపకం ద్వారా దోమలను అరికట్టవచ్చని హితవు పలికారు. ప్రతీ ఇల్లు, గ్రామంలో ఫ్రైడే డ్రైడేను కచ్చితంగా పాటించాలని, మా ఊరికి మలేరియా వచ్చింది సమయంలో ప్రతి ఇంట్లో స్ప్రేయింగ్ చేయించుకోవాలని సూచించారు. మనందరం సమష్టిగా క ృషి చేస్తే దోమలను పూర్తిగా నివారించవచ్చని అన్నారు. ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లను విధిగా వినియోగించి, బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలకాలన్నారు. మరుగుదొడ్లు ఉండి వినియోగించని వారిని గమనించి, ఆరోగ్యం కాపాడు కోవడం పట్ల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ప్రతీ 200 మందికి ఒక ఆశా వర్కర్, సచివాలయ పరిధిలో ఒక ఎఎన్ఎం ఉన్నారని, ఆసుపత్రుల్లో మందులు, వైద్యులు అందుబాటులో ఉంటారని, అయినప్పటికీ బూత వైద్యులు, నాటు మందులు, వైద్యానికి వెళుతుంటారని, ఇకపై వాటికి స్వస్తి పలికి అనుభవం ఉన్న ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో వైద్యం తీసుకోవాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు జిల్లాలో లేనప్పటికీ డిగ్రీ తరువాతే తల్లితండ్రులు అమ్మాయిలకు వివాహం చేసేలా నిబంధన పెట్టుకోవాలని పిలుపు నిచ్చారు. చదువు వలన స్వసక్తితో ఎదుగుతారని, తద్వారా సమాజంలో సమానత్వం లభిస్తుందని అభిప్రాయ పడ్డారు. జిల్లాలో ఇంటర్ ఫెయిల్ అయిన వారు ఉంటే వారు డిగ్రీలో చేరేలా తగిన ఉచిత కోచింగ్ ఇప్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, డిఆర్డిఎ, డ్వామా, ఐసిడిఎస్ పిడిలు ఎం. సుధారాణి, కె. రామచంద్రరావు, టి. కనకదుర్గ, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఎస్. మన్మథరావు, జిల్లా మత్య శాఖాధికారి టి. సంతోష్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎపిఎంలు, డిఆర్డిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ధ్రువపత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : వాహనదారులకు ధ్రువ పత్రాలు తప్పనిసరి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సుమన్, కాశిరాం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో రవాణా శాఖ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు పార్వతిపురం పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు పెండింగ్ లో ఉన్న చలానాలను కట్టించడం మరియు ద్విచక్ర వాహనాల ధ్రువపత్రాలను తనిఖీ చేశారు. ధ్రువ పత్రాలు లేని వాహనాలకు జరిమానా వేశారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు క్రమం తప్పకుండా హెల్మెట్లు ధరించాలని వాహనదారులకు తెలిపారు.

ముమ్మరంగా పల్స్ పోలియో ఇంటింటి సర్వే

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. మండలంలోని బంధ లుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శంకర్రావు జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. పీహెచ్సీ పరిధిలో ఇంటింటి సర్వే కోసం 33 బృందాలను ఏర్పాటు చేశామని,7656 గ ృహాలకు గాను ఇప్పటివరకు4332 పిల్లను పరిశీలించి అందులో ఉన్న చిన్నారులకు చుక్కల మందు వేయ డం జరిగిందని వివరించారు. ఈ పరిశీలనలో భాగంగా నర్సిపురం, హెచ్. కారడవలస గ్రామాల్లో జరుగుతున్న డోర్ టు డోర్ సర్వేను చూసి వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సర్వే కెళ్లేటప్పుడు పూర్తి పత్రాలతో పాటు ఊరిలో చుక్కల మందులను వెంట తీసుకువెళ్లాలని ఆయా గ ృహాల్లో ఉన్న చిన్నారుల వివరాలను నమోదు చేసుకోవాలని వైద్యులు అన్నారు. సతశాతం లక్ష్యసాధన వైపు కృషి చేస్తున్నామని ప్రతి ఇంటిని సందర్శించి లక్ష్యన్ను చేదిస్తామన్నారు.

జడ్పీ పాఠశాలలో గణిత దినోత్సవం

విశాలాంధ్ర - కురుపాం : గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.. ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో శ్రీనివాస్ రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం శంకర రావు, ఉపాధ్యాయులు ప్రశంగిస్తూ శ్రీనివాస్ రామానుజన్ వంటి మేధావి భారతీయుడు కావడం గర్వకారణమని అన్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయిని ఎం.ప్రమీల ను ఉపాధ్యయులు విద్యార్థులు సన్మానించారు. గణిత క్విజ్, వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతులందజేశారు.

తెదేపాల చేరిన వైసీపీ సర్పంచ్..
కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివ ృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు చూసి గత వైసిపి ప్రభుత్వానికి చెందిన అనేక మంది సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశంలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని డోకి శీల గిరిజన పంచాయితీ సర్పంచ్ సంపంగి జగదీష్ సోమవారం తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. రాజకీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి సర్పంచ్ వైసీపీకు నమ్మిన బంటుగా ఉండి, గత మాజీ ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో సర్పంచ్‌గా డోకి శీల పంచాయితీ నుంచి గెలిచారు. ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిచినప్పటికీ ఆయనకు ఆ పార్టీలో ఇటువంటి గుర్తింపు కానీ, ఏ ఒక్క అభివ ృద్ధి పని గానీ జరగకపోవడంతో తీవ్ర మానసిక సంక్షోభానికి లోనై ప్రజలకు సేవ చేయలేని పార్టీలు ఎందుకని భావించి తెదేపాలో చేరేందుకు సిద్ధపడ్డారు. గడిచిన ఏడాదిన్నరగా పార్టీలకు అతీతంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి పనులు ,ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర తీసుకుంటున్న నిర్ణయాలు, తన దృష్టికి వచ్చిన సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చొరవ చూసి డోకి శీల సర్పంచ్ తో పాటు, వార్డు సభ్యులు గ్రామస్తులు పసుపు జెండా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తన మద్దతుదారులు, పంచాయతీ ప్రజలతో కలిసి సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పసుపు కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన డోకి శీల సర్పంచ్ జగదీష్ కు ఘనంగా ఆహ్వానం పలుకుతూ పార్టీలోకి ఎమ్మెల్యే స్వయంగా ఆహ్వానించారు. స్థానిక సమస్యలు ఉంటే తక్షణమే తన ద ృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కారం చేసి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లను అభివ ృద్ధి చేసి చూపించాలని ఈ సందర్బేగా ఎమ్మెల్యే సూచించారు. గిరిజన ప్రాంతాల అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం మరింత కట్టుబడి ఉందని ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తో గిరిజన దళిత వాడల అభివ ృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఈ సందర్బేగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొండలరావు, చంటి, మండల పార్టీ అధ్యక్షులు బోను చంద్రమౌళి, గొట్టాపు వెంకట్ నాయుడు తదితరులు ఉన్నారు.

సూపర్వైజర్లు, కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు
5జి నెట్వర్క్‌తో కొత్త యాప్స్ : సీడీపీఓ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ కార్యకర్తలకు సూపర్వైజర్లకు మంజూరు చేసిన ఫైవ్ జి నెట్వర్క్ సామర్థ్యంతో నడిచే స్మార్ట్ ఫోన్లు పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగిందని ప్రస్తుతం అంగన్వాడీ కార్యకర్తల చేతుల్లో ఉన్నాయని సిడిపిఓ జే రేఖవాణి చెప్పారు. ఇందుకు సంబంధించి తన కార్యాలయంలో పార్వతీపురం ప్రాజెక్టులో సూపర్వైజర్లుగా విధులు నిర్వహిస్తున్న పలు సెక్టార్ల సూపర్వైజర్లకు 5జి సాంసంగ్ స్మార్ట్ ఆండ్రాయిడ్ ఫోన్ లను సోమవారం అందజేశారు. ఈ సందర్బేగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతనంగా అందజేసిన శాంసంగ్ ఫైవ్ జి ఫోన్ల ద్వారా రెండు ప్రధాన యాపులు పొందుపరచబడ్డాయని, ఇందులో ఒకటి బాల సంజీవిని కాగా మరొకటి పోర్షన్ ట్రాకర్ అని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి బాల సంజీవిని ద్వారా గ్రోత్ విహెచ్ఎస్ఎన్డి హెరామ్ లిస్ట్ వంటి పనులు జరుగుతాయని రెండోవ్యాపైన పోషణ్ ట్రెకార్ ద్వారా అనేక పనులు చేయాల్సి ఉంటుందని వివరించారు ప్రధానంగా హాజరు ప్రీస్కూల్ బోధన సిబి హెరామ్ రేషన్ చిన్నారుల అబ్బాయిడి టిహెచ్ ఆర్ సార్ పేస్ క్యాచర్ గ్రో త్ వంటివి పోషన్ ట్రాకర్ లో పొందుపరిచి ఉన్నాయని చెప్పారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు యూనిక్ ఐడి తప్పనిసరి అని ఇది ఆ చిన్నారి ప్రాథమిక విద్యకు ఎంతో దోహదపడుతుందన్నారు.ప్రాజెక్ట్ కి సంబంధించి 172 సెలోన్ పంపిణీ ప్రక్రియ జరిగిందని అలాగే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వారికి కూడా ఫైవ్ జి సెల్ ఫోన్లు వచ్చేయన్నారు. ఇంకా ఎవరికైనా యాపల పట్ల అనుమానాలు ఉంటే ప్లే స్టోర్‌కి వెళ్లి పూర్తి వివరాలను తెలుసుకోవాలని గత ఫోన్లో శాంసంగ్ ఏ03 5 జి నెట్వర్క్ తో ఉంటే , కూటమి ప్రభుత్వం అందజేసిన కొత్తరకం ఫోన్లో ఏ జీరో సిక్స్ ఫైవ్ జీ అధునాతన సామర్థ్యం తో నడుస్తున్నాయన్నారు. వీటితో పాటు ప్రధానంగా ఈ ఏడాది జూలై నుంచి ప్రధానమంత్రి మాత ృ బంధన్ యోజన్ పథకం ఐసిడిఎస్ ద్వారా ముందుకు సాగుతుందన్న విషయాన్ని కార్యకర్తలు గమనించాలని సూచించారు. ఈ పథకానికి అర్హులైన గర్భిణీలను వివరాలను సేకరించి యాప్ లో పొందుపరచాలని, వీరికి కేంద్ర ప్రభుత్వం నుంచి డిపిటీ విధానం ద్వారా తొలి కాన్పుకు రెండు విడతల్లో 5000 రెండో కాన్పుకు (ఆడపిల్లకు)6000 రూపాయలు విడుదలవుతాయి అన్నారు. ఈ సొమ్ము ఆయా మహిళల గర్భిణీల వ్యక్తిగత ఖాతాలో ప్రభుత్వమే నేరుగా జమ చేస్తుందని ఈ ప్రక్రియ కూడా అంగన్వాడీ కార్యకర్తలు తెలుసుకొని గర్భిణీల వివరాలను యాప్ లో పొందుపరచాలన్నారు.

ఆరోగ్యవంతమైన పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే ఉపాధ్యాయులను గుర్తించి వారిని ప్రత్యేకంగా గౌరవించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా, ఆసుపత్రుల పాలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాలలను ఆదర్శంగా తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్బేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన తాగునీరు మరియు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పిస్తున్న పాఠశాలలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తూ, వారి ఆరోగ్యం పట్ల అంకితభావంతో వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులకు రాబోయే జనవరి 26, గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు ప్రకటించారు. పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు విద్యార్థుల శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, ఉపాధ్యాయుల చొరవతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఈ గుర్తింపు ద్వారా మిగిలిన పాఠశాలల్లో కూడా ఆరోగ్యకరమైన మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ పాఠశాలలోను ముస్తాబు కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థులు శుభ్రంగా ఉండేలా, చేతులు సబ్బుతో గాని, హ్యాండ్ వాష్ తో గాని శుభ్రంగా కడుక్కున తరువాత భోజనం చేసేలా ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు శుభ్రమైన దుస్తులు వేసుకుని పాఠశాలకు రావాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, డిఆర్డిఎ పిడి సుధారాణి, హౌసింగ్ పిడి ధర్మచంద్రారెడ్డి, రెవెన్యూ సిబ్బంది మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

ఉఫాది హామీ చట్టం దానధర్మం కాదు...పేద బతుకుల ఉపాధి భద్రతా చట్టం

- ఉఫాది హామీ పరిరక్షణకు ప్రజలు, యువత సిద్ధం కావాలి
- భవిష్యత్ లో కార్పోరేట్లకు ప్రయోజనం - నిరుపేదలకు అవస్థలు
- కేంద్ర మాజీమంత్రి, ఉఫాది హామీ చట్ట రూపకల్పన కమిటీ సభ్యులు : కిషోర్ చంద్ర దేవ్

విశాలాంధ్ర - కురుపాం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం చేసే దానధర్మంకాదని దేశంలో నిరుపేదలకు ఉఫాది భద్రత కోసం ఏర్పాటు చేసిన చట్టం అని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉఫాది హామీ చట్టం అసలు లక్ష్యాలను పునరుద్దరణ చేయాలని తాజాగా విధానాన్ని పునఃపరిశీలన చేసి నిలుపుదల చేయాలని కేంద్ర మాజీమంత్రి, ఉఫాది హామీ పథకం రూపకల్పన కమిటీ సభ్యులు వైరిచర్ల కిషోర్ చంద్ర దేవ్ డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్రం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నూతన విధానాలు అమలు, పేరు మార్పు పై తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో వలసల నివారణతో పాటు నిరు పేదలకు ఆహార భద్రత కల్పించాలని సదుద్దేశ్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకు రావటం జరిగింది. ఈ చట్టం రూపకల్పన కమిటీ ఛైర్మెన్‌గా కళ్యాణ్ సింగ్, సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ తరపున కిషోర్ చంద్రదేవ్, సందీప్ దీక్షిత్ మరియు వామ పక్షాల తరపున హన్నాన్ మోల తదితరులు ఉండటం జరిగింది ఆ తరువాత తాను గిరిజన వ్యవహారాలు మరియు పంచాయితీ రాజ్ మంత్రిగా ఉన్న సమయంలో గిరిజన ప్రాంతాల్లో సమస్యలు అక్కడ ఉండే ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా షెడ్యూల్డు పరంతల్లో 150 పని దినాలు చేయటం జరిగింది. అయితే ఇపుడు దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుపై జరుగుతున్న తాజా విధాన మార్పులు, పరిపాలనా నిర?యాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నానన్నారు.ఎంఎన్ఆర్ఈజీఏ అనేది పేదల కోసం ఇచ్చే దానధర్మం కాదుబీ ఇది గ్రామీణ పేదలు, ముఖ్యంగా ఆదివాసీలు, దళితులు, చిన్న మరియు సన్నకారు రైతులు, ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉపాధి భద్రత కల్పించే హక్కుల ఆధారిత చట్టం. ఇటువంటి చట్టం ఆత్మను బలహీనపరచే విధంగా మోసపూరిత అంచనాలు, వెనుకబడిన నిబంధనలు, పరిపాలనా అడ్డంకులు విధించడం అనేది ఈ చట్టానికి 'నెమ్మదిగా విషపూరణ (%Slow Poisoning%)' చేయడమే. బడ్జెట్ కేటాయింపుల తగ్గింపు ముఖ్యంగా రాష్ట్రాలు 40% భరించటం అనేది చాలా కష్టం అవుతుంది అలాగే వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం, క్షేత్ర స్థాయి వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా డిజిటల్ విధానాలపై అతిగా ఆధారపడటం వంటివి అత్యంత బలహీన వర్గాలపై, ముఖ్యంగా షెడ్యూల్డ్ ఏరియాల లోని ఆదివాసీ సమాజాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దీని వల్ల పేదరిక నివారణ, వలస నిరోధం, గ్రామీణ జీవనోపాధి భద్రత వంటి రంగాల్లో సాధించిన పురోగతి వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది.ఎంఎన్ఆర్ఈజీఏను బలహీనపరచడం అనేది రాజ్యాంగబద్ధంగా గ్రామీణ కార్మికులకు కల్పించిన హక్కులను హరించడమే. ఇది ఆదివాసీ మరియు ఆర్థికంగా అణగారిన ప్రజల జీవన గౌరవంపై నేరుగా దాడి చేయడమవుతుందన్నారు. నూతన విధానాలు వల్ల భవిష్యత్లో కార్పొరేట్ మరియు మైనింగ్ మాఫియా శక్తులకు ఉపయోగకరంగా మారే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ తాజా మార్పులను పునఃపరిశీలించి, ఎంఎన్ఆర్ఈజీఏ అసలు లక్ష్యాలను పునరుద్ధరించాలి. తగిన నిధుల కేటాయింపు, సమయానికి వేతనాల చెల్లింపు, గ్రామీణ కార్మికుల హక్కుల రక్షణను నిర్ధారించుకుని ఎంఎన్ఆర్ఈజీఏ పరిరక్షణ కోసం ప్రజా ప్రతినిధులు, పౌర సమాజ సంస్థలు, మీడియా సమిష్టిగా ముందుకు రావాలని కోరారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి
జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజలు తాము కొనుగోలు చేసే వస్తువులు లేదా సేవల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన సేవలను పొందడం ప్రతి వినియోగదారుడి హక్కు అని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి హితవు పలికారు. సోమవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో వినియోగదారుల హక్కులు, ప్రమాణాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్‌కుమార్ రెడ్డితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగ దారులు తాము చెల్లించే ప్రతి పైసాకు తగిన నాణ్యత, పరిమాణాన్ని పొందడం చట్టబద్ధమైన హక్కు అన్నారు. వస్తువుల్లో లోపాలున్నా లేదా సేవల్లో నాణ్యత లోపించినా వినియోగదారులు వినియోగదారుల ఫోరమ్‌లను లేదా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చాన్నారు. ప్రభుత్వ శాఖల సిబ్బంది అందరూ వినియోగదారుల హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తద్వారా సామాన్య ప్రజలకు ఈ విషయాలను చేరువ చేయాలని ఆయన సూచించారు. అనంతరం వినియోగదారుల చైతన్యం కోసం రూపొందించిన వివిధ రకాల పోస్టర్లను అధికారులు ప్రద ర్శించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు వైశాలి, పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, డిఆర్డిఎ పిడి సుధారాణి, హౌసింగ్ పిడి ధర్మ చంద్రారెడ్డి, రెవెన్యూ సిబ్బంది మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.